ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి హస్మత్‌పేటలో మల్లికార్జునస్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్, కుతాడి దయానంద్, ఆనంద్ యాదవ్, గడ్డం కృష్ణ యాదవ్, కనకరాజు యాదవ్, పెంటయ్య, బుర్రి యాదగిరి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– బాలానగర్, జనవరి 7

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తా

సీసీరోడ్డును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, జనవరి 7 : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌ను మరింత అభివృద్ధి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం దుబాయ్‌గేట్ సమీపంలోని పనులు పూర్తి చేసుకున్న సిండికేట్ బ్యాంక్ ఆఫీసర్స్ కాలనీ– పేర్‌గల్లీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరైన రోడ్డు వ్యవస్థను ఏర్పాటు చేయడంలో రాజీలేని కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శంకర్‌శాస్త్రి, మాణిక్‌రావు, సుర్యప్రకాశ్, సుధాకర్ బాలాజీ, బీఆర్ఎస్ నాయకులు పెంటయ్య, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాలనీల సమస్యలు పరిష్కరించాలి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను ఆదివారం నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువజన సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్‌కృష్ణను ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బస్తీలు, కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

– దుండిగల్, జనవరి 7

నిజాంపేట్ మేయర్‌కు ఆహ్వానం

బాచుపల్లిలోని శ్రీభక్తాంజనేయస్వామి నవగ్రహ ఆలయంలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న నవగ్రహ పుష్కర కుంభాభిషేకం, 9న శ్రీసప్తమాతృక రాధమ్మదేవి పుష్కర కుంభాభిషేక, శత ఛండీయాగం, మహాకుంభాభిషేకంతోపాటు జరుపనున్న బోనాల పండుగలో పాల్గొనాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఆదివారం బాచుపల్లి హిల్‌కౌంటీలోని మేయర్ నివాసంలో ఆమెను కలిసిన ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వానపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

– దుండిగల్, జనవరి 7

శ్రీసీతారామచంద్రస్వామివారికి లక్ష తులసి అర్చన

ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్‌కాలనీలోని శ్రీహరిహర క్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు పూజలు చేశారు. ఆదివారం నిర్వహించిన లక్ష తులసి అర్చన పూజలో డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ హాజరై స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష తులసి అర్చన చేయడం శుభదాయకమన్నారు. కార్యక్రమంలో సురేశ్ నాయుడు, ప్రసాద్‌రెడ్డి, సాంబశివరెడ్డి, ఎల్ వేణు, పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. – బాలానగర్, జనవరి 7

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవం

దుండిగల్, జనవరి 7: బాచుపల్లి(బౌరంపేట్)లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ సుశీల్ కుమార్, అకాడమిక్ డైరెక్టర్ సుధామాధురి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతి అడుగు ఒక మైలురాయి వంటిదన్నారు. గౌరవ అతిథులుగా సినీనటీమణులు గీతాభాస్కర్, పూనమ్‌కౌర్ పాల్గొన్నారు. పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రముఖ నేపథ్య గాయకుడు శ్రీకృష్ణ ఆలపించిన గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రాధాసింగ్, రాజమౌళి, శ్రావణ్, తనూజ, వనజ, ప్రిన్సిపాల్ అనురాధ, డీజీపీ వేణుగోపాల్‌రెడ్డి, యశస్వీమల్కా తదితరుల తోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు విలువలు పెంపొందించుకోవాలి

కుత్బుల్లాపూర్, జనవరి 7: విద్యా విధానంలో అనేక మార్పులకు లోనై సాంకేతిక విప్లవంతో సాగుతుందని రేపటి సమాజిక బాధ్యులైన విద్యార్థులు మంచి విలువలను పెంపొందించుకోవాలని ఉమ్మడి ఏపీ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డా.వర్ర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం కొంపల్లిలో డీఎంఎస్‌లో జరిగిన సినర్జియా అనగాటి వర్క్‌లో ఆయనతో పాటు రిటైర్డు చీఫ్ ఇంజినీర్, మౌంట్ పినియాన్ గ్లోబల్ విద్యా సంస్థల చైర్మన్ ఎంఎ.కరీంలు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. చిత్రంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు

నా గెలుపు స్ఫూర్తితో ఎంపీని గెలిపించుకుందాం

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, జనవరి 7 : ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్టీ కార్యకర్తలోనూ తనను చూసుకున్నానని, శ్రేణులు సైతం తానే అభ్యర్థిగా కృషి చేయడం వల్లే అధిక మెజార్టీతో మూడోసారి గెలుపు తనకు లభించిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. అదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని సైతం బంపర్ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్‌లో ఆదివారం నియోజకవర్గ పార్టీ శ్రేణులు, కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఎంపీ రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు హమీద్ పటేల్, నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేశ్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులరెడ్డి, మాధవరం రోజాదేవిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. విశేష ప్రజాదరణ పొందిన ఎమ్మెల్యే గాంధీ హ్యాట్రిక్ విజయం సాధించారని, పార్టీ శ్రేణుల కృషి ఎంతో ఉన్నదన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తన గెలుపునకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. పదేండ్లపాటు నిరంతరం ప్రజల్లో ఉండి పని చేసినట్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు చేసిన కృషి హ్యాట్రిక్ విజయానికి దోహదపడిందన్నారు. తన గెలుపుకోసం కృషి చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు రుణపడి ఉంటానని, రాబోయే ఐదేండ్లు వారి సేవలో తరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకోసం పార్టీ శ్రేణులతో కలిసి పోరాడతానన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నేతలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

గచ్చిబౌలి స్టేడియంలో సూర్య ది గ్లోబల్ వార్షిక క్రీడోత్సవంలో టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

శేరిలింగంపల్లి, జనవరి 7 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియంలో సూర్య ది గ్లోబల్ స్కూల్ వార్షిక క్రీడోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి కష్టంతో కాకుండా ఇష్టపడి పనిచేస్తే అద్భుత ఫలితాలు సాధిస్తామన్నారు. మనకు ఆసక్తి ఉన్న రంగంలోనే రాణించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీరావు ట్రస్టు చైర్మన్ బొంతి నర్సింగ్‌రావు, ట్రస్టు వ్యవస్థాపకులు దామోదర్‌రావు, మేనేజ్‌మెంట్ ట్రస్టీ సునీతా, సీనియర్ ప్రిన్సిపాల్ లక్ష్మీధరిత్రిలతో పాటు పలువురు ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన రోబోటిక్స్ ఈవెంట్

విజేతలకు బహుమతులు, ట్రోఫీని అందజేస్తున్న డా.సీడీ.నాయుడు, కొడాలి విజయరాణి

దుండిగల్, జనవరి 7: గతరెండురోజులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని వీఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న 'సౌత్ ఇండియన్ రోబోటిక్స్ ఈవెంట్' ఆదివారంతో ముగిశాయి. ఈవేడుకలకు వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(వీఎన్ఆర్,వీజేఐఈటీ) కళాశాల ప్రిన్సిపాల్ డా.సీడీ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల డైరెక్టర్ కొడాలి విజయరాణితో కలిసి ఆయన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. దక్షిణ భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 500మంది విద్యార్థులు ఈవెంట్‌లో పాల్గొని ప్రతిభ ప్రదర్శించగా.. వీఆర్ఎస్ విజ్ఞానజ్యోతి పాఠశాల విద్యార్థులు 'లైన్ ఫాలోవర్ ఛాలెంజ్'లో విజేతలుగా నిలువగా, 'ఇన్నోవేషన్, కోడింగ్ ఛాలెంజ్'లో రన్నర్‌పగా నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. పాఠశాల ఐటీ హెడ్ ప్రత్తిపాటి నృపాల్‌చౌదరి పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటా

బాధిత కార్మికుడికి వేతనం డబ్బులను అందిస్తున్న రవిసింగ్

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 7 : పారిశ్రామిక వాడలో పనిచేసే బాధిత కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నాడు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియాలో వేద రెడిమిక్స్ లారీ ఓనర్ రాజు వద్ద ఎండీ జాఫర్ అనే కార్మికుడు గత కొన్నేండ్లుగా పనిచేసి మానేశాడు. అతడికి రావాల్సిన వేతనం ఇవ్వడంలో లారీ ఓనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించగా.. బాధితుడు రవిసింగ్‌ను ఆశ్రయించాడు. కాగా.. ఆదివారం లారీ ఓనర్‌తో మాట్లాడి జాఫర్‌కు రావాల్సిన రూ.30 వేలు వేతనం డబ్బులను ఇప్పించాడు.

సీసీ కెమెరాలు ప్రారంభం

మియాపూర్ డివిజన్ ఎస్ఆర్ ఎస్టేట్స్ గేటెట్ కమ్యూనిటీ అపార్టుమెంట్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న 116 సీసీ కెమెరాలను సెక్టార్ ఎస్ఐ రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో, అపార్టుమెంట్‌లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అపార్టుమెంట్ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

– మియాపూర్, జనవరి 7

సంక్రాంతిలోగా దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ ముగించాలి



జడ్సీ స్నేహ శబరీష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డీసీ రజనీకాంత్‌రెడ్డి, ఇతర ఉద్యోగులు

• జడ్సీ స్నేహ శబరీష్

మియాపూర్, జనవరి 7 : ప్రజాపాలనలో భాగంగా శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా 1.64 లక్షల దరఖాస్తులు అందినట్లు జోనల్ కమిషనర్, ఐఏఎస్ అధికారి స్నేహ శబరీష్ పేర్కొన్నారు. గడువులోగా అందిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఇక్కడి జోనల్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సర్కిల్ ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ జడ్సీ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 200 వరకు కంప్యూటర్ ఆపరేటర్లున్నారని, సర్కిళ్ల వారీగా దరఖాస్తుల ఆన్‌లైన్‌ను ప్రారంభించారు. ఇప్పటికే 8 వేలకు పైగా దరఖాస్తుల నమోదు ముగిసిందని, సంక్రాంతి పండుగలోగా ఈ ప్రక్రియను పూర్తి చేసే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. సర్కిళ్ల అధికారులు సైతం అత్యంత ప్రాధాన్యతగా వీటిపై తగు పర్యవేక్షణ చేపట్టి పొరపాట్లు లేకుండా ప్రక్రియను ముగించాలని జడ్సీ స్నేహ శబరీష్ సూచించారు.

• శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి స్నేహ శబరీష్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం మధ్యాహ్నమే ప్రధాన కార్యాలయానికి దస్త్రాలు తెప్పించుకుని అక్కడే సంతకాలు పూర్తి చేసి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సీఈవో కార్యాలయంలో తొలి సమావేశానికి జడ్సీ హోదాలో హాజరయ్యారు. నూతన జడ్సీ స్నేహ శబరీష్ ఆదివారం తొలిసారిగా ఇక్కడి జోనల్ కార్యాలయానికి విచ్చేశారు. కాగా, జడ్సీకి శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ రంజిత్‌రెడ్డి సహా ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

శివ శివాని విద్యా సంస్థలో ఘనంగా మేనేజ్‌మెంట్ ఫెస్ట్

కుత్బుల్లాపూర్, జనవరి 7: విద్యార్థి దశలోనే కాదు ఆపైన కూడా ఎప్పుడు నేర్చుకోవడం ఆపవద్దని, జ్ఞానం ఒక పునాది వంటిదని విజయాన్ని నిలబెట్టే అభ్యాసానికి నిబద్ధతో ఉత్సాహంతో నిరంతరం అభ్యసిస్తూ కొత్త అనుభవాలను వెతికి సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ముందడుగు వేయాలని జీవి మాల్ మేనేజింగ్ పార్ట్‌నర్ కె.సుమంత్ పిలుపునిచ్చారు. కొంపల్లి శివశివాని ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో 25వ జమన్వయ్(మేనేజ్‌మెంట్ ఫెస్ట్) రెండు రోజులపాటు జరిగిన వేడుకలు ఘనంగా ముగిశాయి.

క్యాలెండర్ ఆవిష్కరణ

మియాపూర్, జనవరి 7:గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం సగర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం తన నివాసంలో ఆవిష్కరించారు. పలు డివిజన్‌లకు చెందిన పార్టీ శ్రేణులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీరామ జన్మభూమి అక్షింతలు అందజేత

నిజాంపేట్ డిప్యూటీ మేయర్ దంపతులకు అక్షింతలు అందజేస్తున్న శ్రీరామ తీర్థక్షేత్ర సంచాలన సమితి ప్రతినిధులు

దుండిగల్, జనవరి 7 : అయోధ్యలోని శ్రీరామజన్మభూమి పూజిత అక్షింతలను అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ దంపతులు ధన్‌రాజుయాదవ్, ప్రణయ అన్నారు. ఆదివారం శ్రీరామ తీర్థక్షేత్ర, ప్రగతినగర్ సంచాలన సమితి ప్రతినిధులు అక్షింతలతోపాటు స్వామివారి చిత్రపటాలను డిప్యూటీ మేయర్ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిహిందువు కుటుంబానికి స్వామివారి అక్షింతలు అందాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఎంఆర్ఎస్, రాజు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో...

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 7 : అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్రం ట్రస్ట్ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ కాలనీ శ్రీవేంకటేశ్వర బస్తీ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లో ఇంటింటికి తిరిగి శ్రీరాములవారి అక్షింతలను పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి పూజలు చేయాలని తెలంగాణ హిందూ సేవా సమితి అధ్యక్షుడు కట్టా నరసింగరావు కోరారు. కార్యక్రమంలో సత్తిరాజు, మహేశ్, రఘురామ్, శంకర్, గోలి పద్మారెడ్డి, భారతి, శోభ, కమలమ్మ, విద్య, చిన్నభారతి, కుమారి తదితరులున్నారు.

కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే కృతజ్ఞత యాత్ర

- ఎల్లవేళ లా అందుబాటులో ఉంటా
- నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

అయోధ్యనగర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 7 : అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తనకు ప్రప్రథమ స్థానాన్ని కల్పించిన నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పని చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. తన గెలుపునకు కృషి చేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వినూత్నంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆదివారం నుంచి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 'కృతజ్ఞత యాత్ర'ను చేపట్టారు. మొదటి రోజున జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో అంగడిపేట్ విలేజ్, మీనాక్షిఎస్టేట్, స్ప్రింగ్ ఫీల్డ్ కానీ, జీడిమెట్ల విలేజ్, జయరాంనగర్, అయోధ్యనగర్, కుత్బుల్లాపూర్ విలేజ్‌లో తన యాత్ర చేపట్టారు. ఈ యాత్రకు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి మంగళహారతులు, పువ్వులతో ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదిన్నరేళ్ల కాలంలో తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, ప్రజలతో తాను ఉన్న సత్సంబందాలే అని అన్నారు. తనను రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్న నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవకాశంతో జీవితాంతం రుణపడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తాను ముందుండి పని చేసుకొని వారికి చేయూతను ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన మెజార్టీ మద్దతుతో మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఉత్సాహాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

జీడిమెట్లలో ఎమ్మెల్యే వివేకానంద్‌కు మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న ప్రజలు, మహిళలు

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

జగద్గిరిగుట్ట, జనవరి 7 : పేదలకు ఉపయోగపడేలా సేవలందించడం అభినందనీయమని పలువురు ఆనందం వ్యక్తం చేశారు. జగద్గిరిగుట్ట షిర్డీహిల్స్‌లో ఆదివారం హోలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా.. కార్పొరేటర్ జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన వారికి వైద్యులు, సిబ్బంది వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు, జీవనశైలి సమస్యలను వివరించారు. కార్యక్రమంలో బస్తీవాసులు, డివిజన్ నేతలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మియాపూర్, జనవరి 7 : మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్, సాంబశివరావు, కృష్ణ, షరీఫ్, భాస్కర్, రాంచందర్, శంకర్, రవి, ఆసిఫ్, అరుణ్, కవిత, గీత, విజయలక్ష్మి, వాసవి పాల్గొన్నారు.

యాదాద్రి లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేతలు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాకలపూడి రంగరాయప్రసాద్, కార్పొరేటర్ చిట్లది వాకర్, బీఆర్ఎస్ నేతలు జగన్ యాదవ్, సుబ్బారావు తదితరులు ఆదివారం యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి వారిని దర్శించుకున్నారు.

– దుండిగల్, జనవరి 7

వ్యక్తి అదృశ్యం

రాములు(ఫైల్

బాలానగర్, జనవరి 7: మతిస్థిమితం సరిగాలేని ఓ వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. బాలానగర్ హరిజన బస్తీలో నివాసముండే గువ్వల రాములు(55) ఎలక్ట్రిషియన్ పని చేస్తుండేవాడు. రాములుకు గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగాలేదు. గతంలో కూడా పలు మార్లు ఇంటి నుంచి బయటకు వెలితే కుటుంబ సభ్యులు తీసుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కాగా, గత ఏడాది అక్టోబర్ 28వ తేదీన ఉదయం 11 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన రాములు తిరిగి రాలేదు. ఆయన కుమారుడు శశికాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రెడీ మిక్స్‌ప్లాంట్‌ను తీసేయాలి

మియాపూర్, జనవరి 7 : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలో ప్రణీత్ ఎక్సోరా నిర్మాణ సంస్థ జనవాసాల నడుమ ఏర్పాటు చేసిన రెడీ మిక్స్ ప్లాంట్‌ను తీసేయాలంటూ వర్టెక్స్ ప్రీమియా అపార్టుమెంట్‌వాసులు ఆదివారం ప్లాంట్ ఎదుట నిరసన తెలిపారు.

జాతీయ మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షుడిగా చిరంజీవి

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 7: జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా నీలం చిరంజీవి నియమితులయ్యాడు. కూకట్‌పల్లి బాలానగర్‌లో జరిగిన మాల మహానాడు విస్తృతస్థాయి సమావేశంలో అధ్యక్షుడు అద్దంకి దయాకర్, ప్రధాన కార్యదర్శి బైరి రమేశ్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌లు చిరంజీవికి నియామక పత్రాన్ని అందజేశారు.

అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక

దుండిగల్, జనవరి 7 : సిద్దిపేట్ జిల్లా గజ్వేల్‌లో ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్న 49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొనే మేడ్చల్ జిల్లా బాల, బాలికల జట్లను ఆదివారం ఎంపిక చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో ఆయా జట్ల తరపున పోటీలో పాల్గొనే క్రీడాకారుల పేర్లను ప్రకటించారు. అకాడమీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు, ప్రధాన కార్యదర్శి కాసాని వీరేశ్ ముదిరాజు సమక్షంలో క్రీడాకారుల ఎంపిక చేశారు. బాలురు జట్టుకు 12 మంది, బాలికల జట్టుకు 14 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాట